TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 29

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | బుధవారం 08 మే 2024 | పేజీలు 5

2



3



## అవినీతి, ఆస్తిపాస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా?

కాంగ్రెస్ పార్టీకి ఎక్స్పైరీ డేట్ వచ్చేసింది

కరీంనగర్‌లో గరీబోళ్ల బిడ్డకు.. గడీల వారసులకు జరుగుతున్న యుద్ధమిది

బీజేపీ కరీంనగర్ అభ్యర్థి బండి

బీజేపీలో చేరిన ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు

# కాంగ్రెస్‌లో.. కుమ్ములాటలు

ప్రతీ నియోజకవర్గంలోనూ గ్రూపుల కొట్లాటలు | ప్రశ్నార్థకంగా వెలిచాల గెలుపు అవకాశాలు

కమీషన్ దందాకు తెరదీసిన కొందరు లీడర్లు | పార్టీలో ఆ ఇద్దరు నేతలదే హవా

ఫోన్లలో అందుబాటులోకి రాని అభ్యర్థి | ఎక్కడ ఏం జరుగుతోందో కూడా పట్టించుకోని వైనం

ప్రచారంలో ఎక్కడా కనిపించని అలిగిరెడ్డి | ప్రవీణ్ రెడ్డి ప్లేస్ శ్రీరామ్‌తో భర్తీ చేసే ప్లాన్!

కరుణించని ప్రకృతి | జన జాతర సభకు భారీ ఏర్పాట్లు | వర్షంతో సభ క్యాన్సిల్

(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)

దశాబ్దం కాలం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా.. జిల్లా పార్టీలో మాత్రం కుమ్ములాటలు వీడడం లేదా..? ఏ నియోజకవర్గంలో చూసినా గ్రూపుల కొట్లాటలు కొనసాగుతున్నాయా..? కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గెలుపుపై ఈ పరిణామాలు ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కరీంనగర్ కాంగ్రెస్ గ్రూపులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఎట్టకేలకు అధికారంలోకి వచ్చినా.. ఒకరికి ఒకరికి మధ్య విభేదాలు మాత్రం వీడడం లేదు. దీనికి తోడు ఎంపీ అభ్యర్థిగా డమ్మీని పెట్టారంటూ విపక్షాలు విమర్శిస్తూనే ఉన్నాయి. కనీసం ఏదేని సర్కిల్‌లో నిలబెడితే ఆయనను ఎవరైనా గుర్తు పడుతారా అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక వీటన్నింటికి తోడు.. కార్యకర్తల, సభల కోసం పెట్టే ఖర్చులో ఒకరిద్దరు నేతలు కీలకంగా ఉన్నారు. అయితే.. వారు వాటిలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.



4

అన్నదాతల ఆరుగాల కష్టం వర్షార్పణం అయింది. నోటికాడికొచ్చిన ముద్ద నీటి పాలైంది. రాత్రనక.. పగలనక కష్టపడి పండించిన పంట వరద పాలు కావడంతో అన్నదాతలు రోదిస్తున్నారు. అకస్మాత్తుగా పడిన వానతో ఒక్కసారిగా ఆందోళనలో పడిపోయారు.

## అకాల వర్షం.. భారీ నష్టం

కొట్టుకుపోయిన వరి ధాన్యం.. పట్టించుకోని అధికారులు



# కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

- ప్రతీ నియోజకవర్గంలోనూ గ్రూపుల కొట్లాటలు
- ప్రశ్నార్థకంగా వెలిచాల గెలుపు అవకాశాలు
- కమీషన్ దందాకు తెరదీసిన కొందరు లీడర్లు
- పార్టీలో ఆ ఇద్దరు నేతలదే హవా
- ఫోన్లలో అందుబాటులోకి రాని అభ్యర్థి
- ఎక్కడ ఏం జరుగుతోందో కూడా పట్టించుకోని వైనం
- ప్రచారంలో ఎక్కడా కనిపించని అలిగిరెడ్డి
- ప్రవీణ్ రెడ్డి ప్లేస్ శ్రీరామ్‌తో భర్తీ చేసే ప్లాన్!
- కరుణించని ప్రకృతి
- జన జాతర సభకు భారీ ఏర్పాట్లు
- వర్షం ఈదురు గాలులతో సభ క్యాన్సిల్







(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)
దశాబ్దం కాలం తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా.. జిల్లా పార్టీలో మాత్రం కుమ్ములాటలు వీడడం లేదా..? ఏ నియోజకవర్గంలో చూసినా గ్రూపుల కొట్లాటలు కొనసాగుతున్నాయా..? కరీంనగర్ ఎంపీ అభ్యర్థి గెలుపుపై ఈ పరిణామాలు ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయా..? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. కరీంనగర్ కాంగ్రెస్ గ్రూపులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఎట్టకేలకు అధికారంలోకి వచ్చినా.. ఒకరికి ఒకరికి మధ్య విభేదాలు మాత్రం వీడడం లేదు. దీనికి తోడు ఎంపీ అభ్యర్థిగా డమ్మీని పెట్టారంటూ విపక్షాలు విమర్శిస్తూనే ఉన్నాయి. కనీసం ఏదేని సర్కిల్‌లో నిలబెడితే ఆయనను ఎవరైనా గుర్తు పడుతారా అంటూ దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక వీటన్నింటికి తోడు.. కార్యకర్తల, సభల కోసం పెట్టే ఖర్చులో ఒకరిద్దరు నేతలు కీలకంగా ఉన్నారు. అయితే.. వారు వాటిలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

## సీనియర్ల ఎడమొహం.. పెడమొహం.. కనిపించని యువత.. విద్యార్థి నేతలు

ఈ పదేళ్ల కాలంలో ముందు నుంచి పార్టీలోనే ఉన్న నేతల మధ్య.. ఇటీవల చేరిన నేతల మధ్య పొసగడం లేదు. ఎవరికి వారుగా వేరు వేరుగానే ప్రచారాల్లో పాల్గొంటున్నారు. తమదే పైచేయి అంటే తమదే పైచేయి అంటూ చాటేందుకు బలప్రదర్శనకు దిగుతున్నారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గ్రూపుల తగాదాలు పార్టీని వేధిస్తూనే ఉన్నాయి. ఈ ప్రభావం కాస్త ప్రచారంలో కనిపిస్తోంది. అటు కింది స్థాయి లీడర్లు సైతం ఏ లీడర్ వెంట తిరిగితే ఎవరికి కోపం వస్తుందో తెలియక సతమతం అవుతున్నారు. దాంతో వారు కూడా క్షేత్రస్థాయిలో ప్రచారం కనిపించడం లేదు. సీనియర్ లీడర్ల మధ్యనే సఖ్యత లేకపోయే సరికి వీరు సైలెంట్ అయిపోతున్నారు. దాంతో ఇప్పుడు వెలిచాల రాజేందర్ రావు గెలుపు ప్రశ్నార్థకంగానే మారిందని రాజకీయ వేత్తలు అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు.

## కమీషన్ ఏజెంట్లు..

మరోవైపు.. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ఖర్చులు చూసుకునేందుకు, ముఖ్యనేతల బహిరంగ సభలు, మీటింగులు చూసుకునేందుకు పార్టీలో కొందరు జిల్లాస్థాయి నేతలను ఇన్‌చార్జీలుగా పెట్టారు. ఖర్చు వివరాలన్నింటినీ వారే చూస్తున్నారు. చివరకు న్యూస్ పేపర్లకు యాడ్స్ ఇవ్వాలన్నా వారే. ప్యాకేజీలు ఇవ్వాల్సిందీ వారే. అయితే.. వాటిలోనూ ఆ ఒకరిద్దరు నేతలు కమీషన్లకు తెరదీశారు. ఖర్చు చేసింది ఆఠాణా అయితే.. రూపాయి ఖర్చు చేసినట్లుగా లెక్కలు చూపుతున్నట్లుగా సమాచారం. అయితే.. ఈ కమీషన్ దందా వెలిచాలకి తెలిసి జరుగుతున్నదా లేక వెలిచాలకు చెట్టు చూపెట్టి.. కాయలు అమ్ముకుంటున్నారా.. అనే విషయం తెలియడం లేదు. మొత్తంగా తమకు నచ్చిన వారికి.. తమకు తెలిసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం.. ఇతరులను పక్కన పెట్టడం వారు చేస్తున్న పని.

## విపక్షాల హాట్ కామెంట్స్..

పార్టీ పరిస్థితి ఇలా ఉంటే.. ఎంతో కసరత్తు చేసి అధిష్టానం కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావును ప్రకటించింది. చివరి వరకు ఉత్కంఠ మధ్య ఆయన అభ్యర్థిత్వం ఖరారైంది. నామినేషన్ల చివరి రోజు వరకు అసలు అభ్యర్థి ఎవరా అంటూ.. ఆతృతగా ఎదురుచూడాల్సి వచ్చింది. అసలు ఎన్నికల వేళ వరకు కూడా రాజేందర్ రావు ఇక్కడి ప్రజలకు పెద్దగా పరిచయం లేని పేరు. ఆయన తండ్రి జగపతిరావు ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ.. రాజేందర్ రావు మాత్రం బిజినెస్‌లు చూస్తూ ఉండిపోయారు. ఇప్పుడు ప్రధాన పార్టీల అభ్యర్థులైన బండి సంజయ్ కుమార్, వినోద్ కుమార్ దానినే కార్నర్ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. వెలిచాల రాజేందర్ రావును ఎవరైనా గుర్తుపడుతారా..? మొన్నటి వరకు ఎక్కడ ఉన్నారు..? ఆయన లోకలా..? నాన్ లోకలా..? అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సెంటర్‌లో ఆయనను పెడితే ఎవరైనా గుర్తుపట్టి ఓటేస్తారా అని అంటున్నారు. ఎన్నికల కోసం వచ్చిన వెలిచాల.. ఓడిపోయిన తరువాత కరీంనగర్‌లో ఉంటానని ప్రమాణం చేస్తారా అని సంజయ్ సవాల్ చేశారు. దాంతో ప్రజల్లోనూ నాన్ లోకల్ అనే ఫీలింగ్ వచ్చినట్లుగా తెలుస్తోంది. ఎప్పుడూ చూడని వెలిచాలకు ఎలా సపోర్టు చేసేది అని ఆలోచనలో పడినట్లుగా సమాచారం. ఇటు పార్టీ నుంచి సపోర్టు లేక.. అటు ఓటర్ల నుంచి సపోర్టు లేక గెలిచే అవకాశాలు అభ్యర్థిలోనూ సన్నగిల్లాయని ఆయన అనుచరులు గుసగుసలాడుకుంటున్నట్లు తెలిసింది.

## ఫోన్లలో స్పందించని అభ్యర్థి

మరోవైపు.. టికెట్ అనౌన్స్‌కు ముందు వెలిచాల రాజేందర్ రావు అందరికి అందుబాటులోకి వచ్చారు. ఏ సమయంలో ఏ కార్యకర్త ఫోన్ చేసినా.. ఏ లీడర్ ఫోన్ చేసినా వెంటనే స్పందించే వారనే టాక్. అభ్యర్థిగా ప్రకటించకముందు అందరితోనూ టచ్‌లో ఉండేవారని సమాచారం. అయితే.. ఎప్పుడైతే అధిష్టానం అధికారికంగా అభ్యర్థిగా ప్రకటించిందో అప్పటి నుంచి ఆయన ఫోన్లలో స్పందించడం మానేసినట్లు కార్యకర్తలు నొచ్చుకుంటున్నారు. ఏ టైమ్‌లో ఫోన్ చేసినా స్పందించడం లేదని.. కలుద్దామని వెళ్లినా టైమ్ ఇవ్వడం లేదని నిరుత్సాహంతో ఉన్నారు. అప్పటికి.. ఇప్పటికి అభ్యర్థిలో మార్పును చూసిన వారంతా ప్రచారంలోనూ పెద్దగా పాలు పంచుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో టికెట్ రాకముందు కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహం.. టికెట్ ప్రకటించిన తరువాత కనిపించకపోవడం గమనార్హం. అసలు ఏ నియోజకవర్గంలో ఏం జరుగుతోందో కూడా తెలుసుకోలేని పరిస్థితిలో ఆయన ఉన్నారని కార్యకర్తలే విమర్శిస్తున్నారు. అటు.. పోల్ మేనేజ్‌మెంట్ కోసం ప్రయత్నించకపోవడంపై రకరకాల ప్రచారాలు నడుస్తున్నాయి.

## ప్రవీణ్ రెడ్డికి చెక్

మొదటి నుంచి కరీంనగర్ ఎంపీ టికెట్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆశిస్తూ వచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయనకు హుస్నాబాద్ టికెట్ ఇవ్వలేదు. దాంతో ఆ సమయంలో ఎంపీ టికెట్ హామీ ఇచ్చారు. ఎలాగూ తనకే టికెట్ వస్తుందనే భరోసాతో ప్రవీణ్ రెడ్డి ఉండిపోయారు. కానీ.. అనూహ్యంగా తెరమీదకు వెలిచాల రాజేందర్ రావు వచ్చారు. చివరివరకు అధిష్టానం ఆశీస్సులు తనకే అని అనుకున్న ప్రవీణ్ రెడ్డికి.. చివరి నిమిషంలో షాక్ తగిలింది. దాంతో అప్పటి నుంచి ఆయన అలకబూనారు. మధ్యలో రాజేందర్ రావు, డీసీసీ ప్రెసిడెంట్ కవ్వంపల్లి సత్యనారాయణ వెళ్లి ఆయనను కలిశారు. కానీ.. ఆయన మాత్రం ఎక్కడా ప్రచారంలో పాల్గొనడం లేదు. ఇంతవరకు ఎక్కడా బయటకు రాలేదు. ఇక.. ఆయనను సైడ్ చేయాలని తెరపైకి బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొమ్మ శ్రీరామ్‌ను తీసుకొచ్చారని టాక్ నడుస్తోంది. అందులో భాగంగానే ఆయనతో మంతనాలు జరిపి పార్టీలో చేర్చుకున్నారని చర్చలు నడుస్తున్నాయి. అయితే.. ప్రవీణ్ రెడ్డి ఇప్పుడు రాజేందర్ రావుకు మద్దతు తెలపడం లేదు. దాంతో ఆయనకు పట్టు ఉన్న హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి ఏంటా అనేది అంతుపట్టకుండా ఉంది. అక్కడి ఓటర్లు ప్రవీణ్ రెడ్డికి సపోర్టుగా నిలుస్తారా..? కాంగ్రెస్ వెంట కలిసి నడుస్తారా..? అనేది తెలియకుండా ఉంది. మరోవైపు.. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రవీణ్ రెడ్డికి టికెట్ ఇస్తామని మోసం చేయడంతో ఆ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు కోపంతో ఉన్నారని సమాచారం. కాంగ్రెస్‌కు కాకుండా వేరే అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

# కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జిని కలిసిన ఎంపీపీ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షిని మంగళవారం ఇల్లంతకుంట ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణారెడ్డి మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటి, ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, చల్ల నారాయణ, ముత్యం అమర్, కాత మల్లేశం, యాస తిరుపతి, మామిడి రాజు, బిగుళ్ళ విజయ్, మొగులోజి దయాసాగర్, మూడపెల్లి చందు, గూడ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్థానిక సామాజిక కార్యకర్త పట్నం రమేష్ విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను మంగళవారం ప్రారంభించారు. తన తండ్రి పట్నం రాజమౌళి పేరిట పీఆర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి మంగళవారం నుండి జూన్ 11వ తేదీ వరకు తరగతులను ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు క్లాసెస్ ఉంటాయని, ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

GENERAL NEWS





# అవినీతి, ఆస్తిపాస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా?

**నా ఆస్తిపాస్తులపై సీబీఐకి లేఖ రాసేందుకు రెడీ.. మీకు దమ్ముందా?**

**కాంగ్రెస్ పార్టీకి ఎక్స్పైరీ డేట్ వచ్చేసింది**

**నరేంద్ర మోదీ...రాహుల్ గాంధీ మధ్య కొనసాగుతున్న ఎన్నికలివి**

**ఎవరి నాయకత్వం కావాలో ఆలోచించి ఓటేయండి**

**కరీంనగర్‌లో గరీబోళ్ల బిడ్డకు.. గడీల వారసులకు మధ్య జరుగుతున్న యుద్ధమిది**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి**

**సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** 'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ నేతలారా.. నా ఆస్తిపాస్తులు, మీరు నాపై చేస్తున్న అవినీతి ఆరోపణలపై సీబీఐ విచారణ కోరేందుకు నేను సిద్ధం. మరి మీ ఆస్తిపాస్తులు, అవినీతి, బినామీ ఆస్తులపై సీబీఐ విచారణకు సిద్ధమా? మీరు ఓకే అంటే సీబీఐకి లేఖ రాసేందుకు నేను సిద్ధం. దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలి" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. కరీంనగర్ లో గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య ఎన్నికల పోరు జరుగుతోందని, ఎవరి పక్షాన నిలిచి ఓటేస్తారో ఆలోచించుకోవాలని ప్రజలను కోరారు. దేశంలో ఎన్నికలు సైతం నరేంద్ర మోదీకి, రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్నాయని, ఎవరి నాయకత్వం కావాలో ఆలోచించుకోవాలని సూచించారు. అదే సమయంలో 10 ఏళ్ల ఎన్డీఏ పాలనపై.. అంతకుముందు 10 ఏళ్ల యూపీఏ పాలనపై బేరీజు వేసి ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని విజప్తి చేశారు. కేసీఆర్ పెద్ద డ్రామా ఆర్టిస్టు అని, అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. తనను, తన కుటుంబాన్ని అరెస్ట్ చేయకుండా ఉండేందుకు సీబీఐని రాష్ట్రంలోకి అడుగుపెట్టకుండా ఉత్తర్వులు ఇచ్చిన కేసీఆర్.. సిగ్గులేకుండా తాను సుద్దపూసనని, మోదీ అరెస్ట్ చేసేందుకు కుట్ర చేస్తున్నారని చెబుతున్నారని విమర్శించారు. మంగళవారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో సంజయ్ సమక్షంలో ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. వీరితోపాటు మాజీ జడ్పీటీసీ ఎడ్ల శ్రీను, 47 డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఆరెపల్లి మాజీ సర్పంచ్ కాశెట్టి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పాదం రాజు సహా వందలాది బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్, సీనియర్ నేత ఎర్రం వెంకట్రాజంతోపాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండలాధ్యక్షులు పాదం శివరాజు ఆధ్వర్యంలో చేరిన వీరందరికీ కాషాయ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. నాయకులు మామిడాల రాజు బీజేపీ సిద్ధాంతాలు, మోదీ విధానాలు నచ్చి బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. దీంతోపాటు విశ్వబ్రాహ్మణ సంఘం, ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ నాయకులు కూడా బీజేపీలో చేరడాన్ని స్వాగతిస్తున్నానని చెప్పారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా డబ్బులు ఖర్చు పెడుతూ గెలవాలని చూస్తున్నారని అన్నారు.

**ఆరు గ్యారంటీల పేరుతో మోసం**

'నాకు బాధేస్తోంది. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా మోసం చేస్తోంది. వీటిపై ప్రశ్నిస్తే.. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఆరోపణలు చేస్తూ చర్చను పక్కదారి పట్టించే కుట్ర చేస్తున్నారు. ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఇవి దేశానికి సంబంధించిన ఎన్నికలు. నరేంద్ర మోదీకి రాహుల్ గాంధీకి మధ్య జరుగుతున్న ఎన్నికలివి. వీరిద్దరిని బేరీజు వేసుకోవాలని కోరుతున్నా. అదే సమయంలో 10 ఏళ్ల యూపీఏ పాలనను, 10 ఏళ్ల ఎన్డీఏ పాలనను బేరీజు వేయాలని కోరుతున్నా. కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్.. 10 ఏళ్ల యూపీఏ పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగింది. 2జీ స్కాం, బొగ్గు స్కాం, విమానాల స్కాం, కామన్ వెల్త్ గేమ్ స్కాం, ఆదర్శ స్కాం.. ఐపీఎల్, గడ్డి కుంభకోణం, సహారా, ఈఎస్ఐ, హవాలా స్కాం.. ఆఖరికి చెప్పుల స్కాం (ఫేక్ లెదర్ సొసైటీని ఏర్పాటు చేసి బ్యాంకుల నుండి వేల కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టిన వాళ్లను)లో వేల కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టిన వ్యాపారులను సంకలో వేసుకుని తిరిగి నీచ చరిత్ర కాంగ్రెస్‌దే' అని ఎద్దేవా చేవారు. మోదీ అవినీతి మచ్చలేని స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దేశ భద్రతను గాలికొదిలేసినట్లేనని, కాంగ్రెస్‌కు ఓటేస్తే కుటుంబ పాలనకు ఓటేసినట్లేనని అన్నారు. కేసీఆర్ మళ్లా డ్రామాలు షురూ చేసిండని, మోదీ గారట ఆయనను అరెస్ట్ చేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తున్నారని అన్నారు. ఆయన సుద్దపూస కాబట్టి అరెస్ట్ చేయలేకపోతున్నారట.. సిగ్గుండాలే.. నీ అవినీతి పుట్టలు బద్దలై ఎప్పుడు అరెస్టై జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుందోనని భయంతో సీబీఐ రాకుండా ఉత్తర్వులు జారీ చేసి ఫాంహౌజ్ కే పరిమితమైన పిరికిపందవు నువ్వు అని విమర్శించారు. 'కరీంనగర్‌లో పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులూ నీ వాళ్లే. నీ నాణేనికి బొమ్మ, బొరుసు. వాళ్లు ఎన్నడూ ప్రజల గురించి ఆలోచించలే. ఎన్నడూ కరీంనగర్ ప్రజలను కలవలే. కరీంనగర్ లో నీ ముఖం చెల్లకనే.. డబ్బులు పెట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులతో కలిసి నన్ను ఓడగొట్టడానికి కుట్రలు చేస్తున్నడు' అని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా డబ్బులు ఖర్చు పెడుతూ గెలవాలని చూస్తున్నరని ఆరోపించారు. నేడు ఉదయం 8 గంటలకే నరేంద్రమోదీ వేములవాడకు వస్తున్నారని, రాజన్నను దర్శించుకుంటారని తెలిపారు. ఆ తరువాత 9 గంటలకు బాలానగర్ కోర్టు వద్దనున్న మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. ఎండలున్న నేపథ్యంలో బహిరంగ సభకు వస్తున్న వారి కోసం కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీళ్లను అందుబాటులో ఉంటాయని, 8 గంటల వరకే బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.

# నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

**బీఆర్ఎస్ నేత గడ్డం నాగరాజు ధ్వజం**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రైతులను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు విమర్శించారు. మంగళవారం మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఉదయం వడ్ల కొనుగోలు కేంద్రాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ పార్టీ సాగునీరు ఇవ్వక మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న రెండు లక్షల రూపాయలు, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణలక్ష్మి తులం బంగారం, ఇచ్చిన చెక్కులు బౌన్స్ అవుతున్నాయని ఎద్దేవా చేశారు. బీజేపీ తిరిగి గెలిస్తే రిజర్వేషన్లు తీసివేస్తానని అంటున్నారని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే ప్రశ్నించే గొంతుక అయిన వినోద్ కుమార్ ద్వారానే సాధ్యమని అన్నారు. ఆయనతో పాటుగా ఎంపీటీసీ కొమిరె మల్లేశం గౌడ్, తాజా మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**దాచారంలో..**

పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్‌ను గెలిపించాలని దాచారం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల వద్ద, గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న



సమయంలో అనేక నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేశారని చెప్పారు. బండి సంజయ్ కుమార్ ఎంపిగా తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, కచ్చు రాజయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దీటి రాజు, వడ్లకొండ శ్రీనివాస్, గణపురం తిరుపతి, కనగండ్ల సతీష్, బోర్ర రాము, బాపురావు, కనుకయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



GENERAL NEWS





# అకాల వర్షం.. భారీ నష్టం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** అన్నదాతల ఆరుగాల కష్టం వర్షార్పణం అయింది. నోటికాడికొచ్చిన ముద్ద నీటి పాలైంది. రాత్రనక.. పగలనక కష్టపడి పండించిన పంట వరద పాలు కావడంతో అన్నదాతలు రోదిస్తున్నారు. అకస్మాత్తుగా పడిన వానతో ఒక్కసారిగా ఆందోళనలో పడిపోయారు. ధాన్యాన్ని కాపాడుకుందామనుకునే లోపే వరుణుడు తన ప్రతాపం చూపించాడు. ఏకధాటిగా కురిసిన అకాల వర్షంతో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం మార్కెట్ యార్డుకు తీసుకొచ్చినా తూకం వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడంతో చివరకు రైతులు నష్టపోవాల్సి వచ్చింది. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం పడిన అకాల వర్షంతో పలువురి రైతన్నల ధాన్యం వర్షంలో కొట్టుకుపోయింది. ఒకేసారి తీవ్రమైన వర్షం రావడంతో ధాన్యం కుప్పలపై కవర్లను సైతం కప్పలేకపోయారు. అనుకోకుండా వర్షం రావడం, కొందరు రైతులు ఆ సమయంలో అందుబాటులో లేకపోవడం, ఆ సెంటర్లో కూడా కవర్లు లేకపోవడం రోడ్డు పాలైంది. పలువురు రైతన్నలు వర్షం తగ్గిన తర్వాత ధాన్యం కుప్పల వద్దకు వచ్చి బోరునా విలపించడం అక్కడున్న వారిని కలిచివేసింది. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అధికారులు సైతం తూకం వేయడంలో జాప్యం చేయడం వల్ల తాము నష్టపోతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు.

**అధికారుల అలసత్వంతోనే తడిసింది**

**- రమేష్, రైతు**





వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారు. అందుబాటులో కవర్లు కూడా ఉంచలేదు. ఒక్కో రైతు 5 క్వింటాళ్ల నుండి పది క్వింటాళ్ల వరకు నష్టపోయారు. ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి. తడిచిన వరి ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలి.



## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్, చింతలకుంటపల్లె మాజీ సర్పంచ్ రెడ్డి అమరేందర్ రెడ్డి, గూడెపుపల్లె మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు ఉస్మాన్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సావనపెల్లి రాకేష్, జవహర్ పేట్ మాజీ సర్పంచ్ మంద రాములు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, చింతలకుంటపల్లె, ఇల్లంతకుంట, గూడపుపల్లె నుండి యువకులు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# బెయిల్ కోసం వచ్చినట్లే ఉంది

**బార్ అసోసియేషన్ నాయకులను కలిసిన బండి సంజయ్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు అందించిన సహకారంతోనే అలుపెరగని పోరాటాలు చేసి ఈ స్థాయికి ఎదిగానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్ధి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అనేక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసి అరెస్టైనప్పుడుల్లా తనకు బెయిలిప్పించి ప్రోత్సహించిన న్యాయవాదులందరికీ ఈ సందర్భంగా సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం కరీంనగర్ జిల్లా న్యాయస్థానం వద్ద బార్ అసోయేషన్ నాయకులను కలిశారు. ఎన్నికల్లో తనకు మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ నాయకులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కోర్టు వద్దకు వస్తే.. తాను అరెస్టయి బెయిల్ కోసం వచ్చినట్లుగా ఉందంటూ సరదాగా వ్యాఖ్యానించారు. గరీబోళ్ల బిడ్డకు, గడీల వారసులకు మధ్య జరుగుతున్న పోరులో మీరంతా తనకు మద్దతిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

GENERAL NEWS

# రాష్ట్రంలో కాంగ్రెస్‌దే హవా

## మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన జనజాతర సభా వేదిక వర్షం సృష్టించిన బీభత్సానికి టెంట్లు కూలి, కుర్చీలు చెల్లాచెదురు కావడం, వాతావరణం కారణంగా సభను వాయిదా వేస్తున్నట్టుగా ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకటి, రెండవ దశల్లో పోలింగ్ జరిగిన రాష్ట్రాల్లో కాంగ్రెస్ హవా కొనసాగినట్టు తేటతెల్లమైందని, అది మన రాష్ట్రంలోనూ కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలో నాలుగు మండలాలు మినహా అన్ని మండలాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని, ప్రజాస్పందన అద్భుతమన్నారు. ఎంపీగా బండి సంజయ్ చేసిందేమీ లేదని,ఒకసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే చేసి చూపిస్తామన్నారు. నామినేషన్ వేయడానికి భార్య మెడలోని మంగళ సూత్రం అమ్ముకున్న సంజయ్ పెద్ద మొత్తంలో డబ్బు ఎలా కూడబెట్టగలిగారని ఆయన ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని, కాంగ్రెస్‌ను గెలిపించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించిన వారవుతారని ఆయన పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని, వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. అకాల వర్షం సృష్టించిన భీభత్సానికి పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకుంటామని మంత్రి ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ వర్షం, వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణించాల్సిన చాపర్ కు క్లియరెన్స్ లభించకపోవడం వంటి కారణాలవల్ల జన జాతర సభను రద్దు



చేస్తున్నామని ప్రకటించారు. బిజెపి , బీఆర్ఎస్ వైఫల్యాలు,అవినీతి,అక్రమాలు, ప్రజావ్యతిరేక విధానాలను గురించి జన సభ ద్వారా ప్రజానీకానికి సవివరంగా చెప్పాలనుకున్నామని, అయితే అందుకు ప్రకృతి సహకరించకపోవడంతో కుదరలేదన్నారు. బండి సంజయ్ కి ఏ పని చేయడం చేతకాదని ఆయన ఇప్పటివరకు చేసింది శూన్యమని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బిజెపిని పాతాళానికి తొక్కాల్సిన అవసరం ఉందన్నారు ఒక్క అవకాశం నాకు కల్పిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేకే మహేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కోడూరి సత్యనారాయణ గౌడ్ ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి

## బండి సంజయ్ కుమార్ వెల్లడి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, వేములవాడ:** వేములవాడలో రేపు ఉదయం జరిగే 'ఎములాడ జన సభ'ను దిగ్విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలు ఎండ వేడిమిని, వానలను తట్టుకునేలా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని చెప్పారు. దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడకు రావాలని తాము చేసిన విజప్తి మేరకు నరేంద్రమోదీ విచ్చేస్తున్నందున, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి మోదీ సభను కనీవినీ ఎరగని రీతిలో దిగ్విజయవంతం చేయాలని కోరారు. ఈరోజు సాయంత్రం వేములవాడ విచ్చేసిన బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణసహా స్థానిక నేతలతో కలిసి బాలానగర్ లోని బహిరంగ సభాస్థలిని పరిశీలించారు. సాయంత్రం కురిసిన వర్షంవల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించి అన్ని ఏర్పాట్లు చేసేందుకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ "పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు. ఉదయం 8 గంటలకు ఎములాడ రాజన్న ఆలయాన్ని మోదీ సందర్శిస్తారు. అనంతరం నేరుగా బహిరంగ సభకు వస్తారు. ఎండ, వానలకు ఇబ్బంది లేకుండా ప్రజలకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నాం"అని తెలిపారు. తమ విజప్తి మేరకు మోదీ దక్షిణ కాశీగా పేరొందిన ఎములాడకు వస్తున్నందున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరారు.

# చాడతో బెజ్జంకి మండల నేతలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** బెజ్జంకి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కత్తి రమేష్ గౌడ్ సీపీఐ అగ్రనేత చాడ వెంకటరెడ్డి, మంద పవన్, మర్రి వెంకట స్వామిలను కలిశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం కలిసి పోరాటం చేస్తామని చెప్పారు.

# బాలుడి కిడ్నాప్ కలకలం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండల కేంద్రంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బాలుని కిడ్నాప్ కు ప్రయత్నించడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి రామ్ చరణ్ (14) విద్యార్థి మోడల్ స్కూల్ లో ఏడో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు వేసవి సెలవులు రావడంతో బయట ఆడుకుంటున్న సమయంలో వైశ్య భవన్ వద్ద కారులో వచ్చిన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు అడ్రెస్ కావాలని ఆ బాలున్ని కారులో ఎక్కించుకుని కొద్ది దూరం తీసుకెళ్లారు. ఆ వ్యక్తులు హిందీలో మాట్లాడుతుండగా ఇది గమనించిన ఆ బాలుడు చాకచక్యంగా తప్పించుకొని ఇంటికి చేరి జరిగిన విషయాన్ని తల్లికి చెప్పాడు. దీంతో బాలుని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తృటిలో ఆ బాలుడు కిడ్నాపర్ల నుండి తప్పించుకోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.



# దీపాదాస్ మున్షీని కలిసిన నేతలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జి దీపాదాస్ మున్షీని బెజ్జంకి మండల నేతలు పలువురు కలిశారు. తిమ్మాపూర్ మండలంలోని ఎమ్మెల్యే ప్రజా భవన్ లో కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సంత్కరించారు. మున్షీ నీ కలిసిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, కవ్వంపల్లి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ క్యాపిటల్ పేపర్‌లో వార్తల కోసం ఈ నంబర్‌లో సంప్రదించగలరు : 92949 92992

GENERAL NEWS



# కొట్టుకుపోయిన ధాన్యం.. నేల రాలిన మామిడి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం/ఇల్లంతకుంట:** గన్నేరువరం మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షంతో పలువురి ధాన్యం వర్షంలో కొట్టుకుపోయింది. ఒకేసారి తీవ్రమైన గాలులతో కూడిన వర్షం రావడంతో వరి ధాన్యం కుప్పలపై కవర్లను సైతం కప్పలేకపోయారు. అనుకోకుండా వర్షం రావడం, కొందరు రైతులు ఆ సమయంలో అందుబాటులో లేకపోవడం, ఆ సెంటర్లో కూడా అందుబాటులో కవర్లు లేకపోవడం పలువురి రైతుల ధాన్యం రోడ్డు పాలైంది. పలువురు రైతన్నలు వర్షం తగ్గిన తర్వాత తమ తమ వరి ధాన్యం పంటకుప్పల వద్దకు వచ్చి కళ్ళ ముందే తడిసిపోయాయి. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అధికారులు సైతం తూకం వేయడంలో జాప్యం చేయడం వల్ల తాము నష్టపోతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు . ఇప్పటికైన అదికారులు త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. గాలులతో కూడిన వానలకు మామిడి కాయలు నేల రాలాయి.

## అన్నదాత కుదేలు

ఇల్లంతకుంట మండలంలో మంగళవారం కురిసిన భారీ వర్షంతో అన్నదాత కుదేలయ్యాడు. ఓ వైపు కల్లాలలో కొనుగోళ్లు చివరిదశకు చేరుకున్న నేపథ్యంలో వర్షం కురవడంతో ధాన్యం తడిసి ముద్దయ్యింది. భారీ ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగాయి. గంటసేపు భారీ వర్షం కురవడంతో పొద్దుతిరుగుడు, మొక్కజొన్న కల్లాల్లో తడవడంతో రైతులు దిగాలు చెందారు. చాలా గ్రామాల్లో మామిడి తోటలు దెబ్బతిని కాయలు నేల రాలడంతో అన్నదాత ఆక్రందన కు అంతులేకుండాపోయింది,ప్రభుత్వం స్పందించి తడిచిన ధాన్యాన్ని కొనుగోలుచేయాలని మామిడిరైతులకునష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. మండల కేంద్రంలో 10వ వార్డులో హనుమాన్ గుడి దగ్గర కరెంట్ వైర్లపై చెట్టు కూలింది. దీంతో సాదుల నిరంజన్, హెల్పర్ ప్రశాంత్, యువజన సంఘాల నాయకులు ఎర్రోజు సంతోష్ సహాయంతో ఆ చెట్టును తొలిగించారు. అంతటి రవి, అంతటి లక్ష్మణ్, వెంకటేష్, దొంతుల శంకర్ సైతం సహాయం అందించారు.







